జగనన్న ఇళ్లు ఆనందాల లోగిళ్లు

భీమడోలు: పేదల సొంతింటి కల నెరవేరింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నో పథకాల ద్వారా పేదల అవసరాలను తీరుస్తున్నారు. ముఖ్యంగా పేదల సొంతింటి కలను సాకారం చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో ఇంటి నిర్మాణానికి అవసరమైన సాయాన్ని ప్రభుత్వపరంగా చేయడంతో గ్రామాల్లో ఉత్సాహంగా పేదలు ఇళ్లను నిర్మించుకుంటున్నారు. లబ్ధిదారులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వమే స్థలాలు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పెద్ద సంఖ్యలో ఇళ్లను నిర్మించుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉంగుటూరు మండలంలోని చేబ్రోలు గ్రామంలో జగనన్న కాలనీను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చ్యువల్‌గా ప్రారంభించగా జిల్లా, నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చేబ్రోలులో జగనన్న కాలనీ ప్రారంభం


ఉంగుటూరు మండలం చేబ్రోలులో జగనన్న కాలనీని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


చేబ్రోలులోని జగనన్న కాలనీలో నిర్మించిన ఇల్లు


సభకు హాజరైన లబ్ధిదారులు


జగనన్న కాలనీలో గృహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


ప్రసంగిస్తున్న ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

క్లుప్తంగా

మండలానికి 64 వైఎస్సార్ జలకళ బోర్లు


ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న జలకళ బోరు సెట్లు

దెందులూరు: మండలానికి 64 వైఎస్సార్ జలకళ బోర్లు మంజూరయ్యాయని ఉపాధి హామీ ఏపీఓ దశరథరామ్‌జీ గురువారం తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై అందించే బోరు సెట్లు ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చాయని గ్రామాల వారీగా లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు.

చల్లచింతలపూడిలో ఉపాధి హామీ సభ


గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీఓ దశరథరామ్‌జీ

దెందులూరు: ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కుటుంబానికీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 100 రోజులు పని కల్పించనున్నట్టు ఏపీఓ దశరథరామ్‌జీ అన్నారు. గురువారం చల్లచింతలపూడి గ్రామ సచివాలయంలో సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో శ్మశానవాటిక ప్రహరీ లెవెలింగ్, వాటర్ పైపులైన్ పనులు చేయాలని ప్రజలు కోరారు. గ్రామ ప్రజలు ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు కైకరం విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం ప్రసాదరావు

ఉంగుటూరు: ఇటీవల తణుకులో జరిగిన జిల్లాస్థాయి అండర్14, 17 బాలబాలికల త్రోబాల్ పోటీల్లో కైకరం హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆ విద్యార్థులను గురువారం హెచ్‌ఎం ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో అభినందించారు. అండర్ 14లో బాలురులో బి.కార్తిక్, బాలికల్లో ఉల్లిబోయిన మేరీ, చోడే లాస్య, అండర్ 17లో త్రోబాల్‌లో పి.మోనిక, జిల్లా స్థాయిలో విజయం సాధించారు.

నేడు క్రొవ్విడిలో అభివృద్ధి పనులు ప్రారంభం

నిడమర్రు: క్రొవ్విడి గ్రామంలో ఇటీవల పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు మండల పరిషత్ నిధులు రూ.9 లక్షల అంచనా వ్యయంతో గ్రామ రక్షిత మంచినీటి పథకం వద్ద నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్ ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అనంతరం భక్తుల విరాళంతో ఆధునికీకరించిన శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి ఆలయం అభివృద్ధి పనులనలతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం నిధుల నుండి రూ.5 లక్షల అంచనా వ్యయంతో గ్రామ శ్మశానవాటిక ప్రహరీ గోడను ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభిస్తారన్నారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని సత్యకుమార్ తెలిపారు. ఆయా కార్యక్రమాలకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు హాజరవ్వాలని ఆయన కోరారు.

యాసిడ్ కేసులో సత్వర న్యాయం అభినందనీయం

ఏలూరు (టూటౌన్): ఏలూరు యాసిడ్ దాడి కేసులో ముద్దాయిలకు జీవిత ఖైదు విధించే విషయంలో విశేష కృషిచేసిన ఎస్పీ మేరీ ప్రశాంతిని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు మేతర అజయ్ బాబు అభినందించారు. కేవలం 117 రోజుల్లో ముద్దాయిలకు శిక్ష పడే విధంగా పర్యవేక్షణ చేసిన ఎస్పీతో పాటు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

లలిత శర్మకు పురస్కారం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సంగీత కళకు విశిష్ట సేవలు అందిస్తోన్న నగరానికి చెందిన సంగీత కళాకారిణిగా గుడిపాటి లలిత శర్మను కేవీ సత్యనారాయణ సంగీత ప్రతిభ పురస్కారం-2023కు ఎంపిక చేశామని కేవీఎస్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కేవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును ఈ నెల 15న కేవీఎస్ ట్రస్ట్, ఫైన్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్‌ఆర్‌పేట మార్కండేయ వేద పాఠశాలలో సాయంత్రం జరిగే సంగీత సభలో అందించనున్నట్టు పేర్కొన్నారు. అవార్డు జ్ఞాపిక, రూ.5116, శాలువతో సత్కరిస్తామని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ వరమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం సోమవరప్పాడులో వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, సర్పంచ్ సరిగే నాగరాజు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటుచేశారు. 476 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం గ్రామంలో రామాలయ నిర్మాణాన్ని పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, సొసైటీ మాజీ చైర్మన్ సాంబశివరావు, తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వీఆర్‌ఓ ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

గణపవరం: పేదల కోసమే నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని తమ అనారోగ్య సమస్యల నుంచి బయటపడాలని గణపవరం ఎంపీడీఓ జ్యోతిర్మయి అన్నారు. గురువారం గణపవరం మండలం ముప్పర్తిపాడులో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. శిబిరాన్ని సర్పంచ్ కర్రి రాధాలక్ష్మి ప్రారంభించారు. వెంకట్రాజపురం సర్పంచ్ మల్లపల్లిసురేష్ మాట్లాడుతూ కోట్ల రూపాయల వ్యయంతో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని, అంతా ఆరోగ్య వంతులుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, తహశీల్దార్ పమ్మి లక్ష్మి, పార్టీ నాయకులు కర్రి శ్రీనివాసరెడ్డి, మారిశెటి అబ్బులు పాల్గొన్నారు. 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు.100 మందికి కంటి పరీక్షలు చేశారు.


సోమవరప్పాడు వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


ప్రజలకు వైద్య పరీక్షలు చేయిస్తున్న ఎంపీపీ రమ్య

శిబిరానికి ఆటోలో తరలింపు:

వెంకట్రాజపురం గ్రామం 1.5 కిలో మీటరు దూరంలో ఉన్న ముప్పర్తిపాడు గ్రామ సచివాలయం పరిధిలో ఉంది. గురువారం ముప్పర్తిపాడులో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరం నిర్వహించడంతో వెంకట్రాజపురం నుంచి వైద్య శిబిరానికి నడిచి వెళ్లడం ఇబ్బంది కావడంతో సర్పంచ్ మల్లంపల్లి సురేష్ ఆటోలలో రోగులు, మహిళలను శిబిరానికి తరలించారు. సుమారు 5 ఆటోలు ఏర్పాటు చేసి వారికి వైద్యపరీక్షలు చేయించి అనంతరం గ్రామానికి తీసుకువచ్చారు. దీనితో గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యం

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలకు మెరుగైన వైద్యం లభిస్తోందని ఎంపీపీ తాతా రమ్య అన్నారు. పెదవేగి మండలం వంగూరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అన్నిరకాల వైద్యసేవలను ప్రజల ముందుకు తీసుకొచ్చిందన్నారు. వైద్యులు మాధవి, కులకర్ణి, భాగ్యశ్రీ, ప్రత్యూష, గౌతమ్ సేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీలి రూతు జోసెఫ్, ఎంపీడీఓ జి.రాజ్‌మనోజ్, సచివాలయాల కన్వీనర్ కేశన సతీష్, ఎంఈఓ2 అరుణ్‌కుమార్, ఈఓఆర్డీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే మెరుగైన వైద్యం

నిడమర్రు: ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు అందించి రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణం పెంచేలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం మందలపర్రులో రూ.21లక్షల నిధులతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే వాసుబాబు, టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు (పెదబాబు)తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చులో భాగంగా ప్రతీ గ్రామ గ్రామాన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ18 లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీ రహదారులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ దెందుకూరి సూర్యకాంతం త్రిమూర్తిరాజు, ఎంపీటీసీ సభ్యురాలు ముదునూరి త్రివేణి, సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘువులు, సర్పంచ్‌లు పొట్నూరి ఉమ, వంజరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మందలపర్రులో వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

వట్లూరులో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖ ప్రారంభం


వట్లూరులో చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న చైర్మన్ కామేశ్వరరావు

పెదపాడు: ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేసేందుకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్నట్టు చైర్మన్ టి.కామేశ్వరరావు అన్నారు. గురువారం పెదపాడు మండలం వట్లూరులో చైతన్య గోదావరి బ్యాంకు 252వ శాఖను ఆయన ప్రారంభించారు. 251 శాఖల ద్వారా రూ.9378 కోట్లకుపైగా డిపాజిట్లు సేకరించి, రూ.10,402 కోట్లకుపైగా రుణాలు అందించినట్టు ఆయన చెప్పారు. ఈ సెప్టెంబరు నాటికి రూ.156 కోట్లుకుపైగా లాభాలు ఆర్జించినట్టు తెలిపారు. ఏలూరు ప్రాంతీయ మేనేజరు ఎ.మల్లేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వట్లూరు శాఖాధికారి కె.అను రూపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కొత్తగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం

దెందులూరు: సీతంపేట గ్రామంలో సర్పంచ్ పరసా లక్ష్మీసుజాత, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు పాతూరులో గడపగడపకు మన ప్రభుత్వం

భీమడోలు: మండలంలోని సూరప్పగూడెం గ్రామ పంచాయతీ శివారు పాతూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావులు గురువారం రాత్రి తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చాటపర్రు గ్రంథాలయంలో పోటీలు

ఏలూరు రూరల్: దసర సందర్భంగా ఈ నెల 14 నుంచి 24 వరకు ఏలూరు మండలం చాటపర్రు గ్రామ గ్రంథాలయంలో బాలబాలికలకు పోటీలు చేపట్టనున్నామని గ్రంథాలయ నిర్వాహకురాలు కె.వాసుకి తెలిపారు. నిత్యం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు గ్రంథాలయానికి హాజరైన పిల్లలకు వివిధ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పెదపాడు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడులోని సత్యనారాయణపురం, ఇందిరా కాలనీలో గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణపురంలో ఎన్నో ఏళ్ల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు దూరంగా ఉండటంతోపాటు వైర్లు సాగిపోయి క్రిందకు వేలాడుతున్నాయని స్థానికులు చెప్పడంతో ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. ఇందిరా కాలనీలో సీసీ డ్రెయినేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రెండు పూటలా తాగునీరు అందించాలని, ఇళ్ల నిర్మాణ బిల్లులు వేయించాలని, పలు సమస్యలు గ్రామాల్లో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొట్టాపు నరసింహారావు, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, గోగుంట సొసైటీ అధ్యక్షుడు గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, వైఎస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, సర్పంచ్ కొత్తూరు జీవనకుమారి, ఎంపీటీసీ కర్రె మరియమ్మ, కొత్తూరు విమలారావు, చేపేని కృష్ణ రెళ్ల రమణ, ఎంపీడీఓ ఎస్ నిర్మలజ్యోతి తదితరులు పాల్గొన్నారు.


పెదపాడులో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ప్రతి సమస్య పరిష్కారానికీ కృషి

దెందులూరు: ప్రాధాన్యత క్రమంలో ప్రతి సమస్య పరిష్కారానికీ కృషి చేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, గ్రామస్తులు ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఏలూరు రూరల్ ఆర్‌ఐగా నియమితులైన శ్రీనివాస్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. మేధినరావుపాలెం సర్పంచ్ మనుబోలు దుర్గాకుమారిరాజు తల్లి సత్తెమ్మ ఇటీవల మృతి చెందడంతో సర్పంచ్ ఇంటికెళ్లి సత్తెమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.


పోతునూరు గ్రామస్తుల సమస్యలు వింటున్న అబ్బయ్యచౌదరి

నేడు రామారావుగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

దెందులూరు: రామారావుగూడెంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, ఎంపీటీసీ కాలి ఇశ్రాయేలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. రామారావుగూడెం, శివారు గ్రామాల ప్రజలు వైద్యసేవలు పొందాలని కోరారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొంటారని పేర్కొన్నారు.

విద్యార్థులపై నిఘా ఉంచాలి

భీమడోలు: పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారి అలవాట్లపై నిఘా పెట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్యాంసుందర్ అన్నారు. భీమడోలు ఎంఆర్సీలో గురువారం నాడు-నేడు, విద్యా అకడమిక్ అంశాలపై మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. భీమడోలు ఎంఈవో 1 ఈదుపల్లి శ్రీనివాసరావు, ఎంఈవో 2 భాస్కరరావుల పర్యవేక్షణలో జరిగిన సమావేశానికి ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి అధ్యక్షత వహించారు. పాఠశాలల వారీగా నాడు నేడు పథకం నిధులు వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో శ్యాంసుందర్ మాట్లాడుతూ పాఠశాలల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా తగిన శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల పరిధిలో మత్తుపదార్థాలపై అమ్మకాలపై అప్రమత్తంగా ఉండి విద్యార్థులు అటు వైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫార్మాటివ్ పరీక్షలు ఫలితాలను లింక్‌లో నమోదు చేయాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు బి.శ్రీనివాసరావు, పాశం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.


భీమడోలు ఎంఆర్సీలో మాట్లాడుతున్న డీఈఓ శ్యాంసుందర్

ఇళ్ల నిర్మాణాల ప్రగతిలో ఉంగుటూరు ప్రథమం

ఉంగుటూరు: జగనన్న ఇళ్ల నిర్మాణాలలో ఉంగుటూరు నియోజకవర్గం జిల్లాలో ప్రథమంలో ఉందని జిల్లా కలెక్టరు ప్రసన్న వెంకటేష్ ఎమ్మెల్యే వాసుబాబును ప్రశంసించారు. గురువారం చేబ్రోలు జగనన్న కాలనీ ప్రారంబోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ ఇక్కడ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని పరిశీలించారు. నియోజకవర్గంలో నిరుపేదలకు 5700 మందికి జగనన్న ఇళ్లు మంజూరు చేశామని, వాటిలో 50 శాతానికి పైగా 3300 ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేశామని ఎమ్మెల్యే వాసుబాబు ప్రత్యేక శ్రద్ధ వల్లే సాధ్యమైందన్నారు. అయితే నియోజకవర్గానికి మరో ఆరు వేల జగనన్న ఇళ్లు కావాలని కోరుతున్నారని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సలహా కమిటీ చైర్మన్ విజ్జు వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, చేబ్రోలు కో-ఆప్షన్ సభ్యులు షాజహాన్ పాల్గొన్నారు.


జగనన్న కాలనీలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే వాసుబాబు

ఏలూరు రూరల్ ఎస్సైగా రాజారెడ్డి

ఏలూరు టౌన్: ఏలూరు రూరల్ ఎస్సైగా రాజారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 2014 ఎస్సై బ్యాచ్‌కు చెందిన రాజారెడ్డి కృష్ణా జిల్లా నాగాయలంక పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగ్ తీసుకున్నారు. అనంతరం కైకలూరు టౌన్, ముసునూరు, ఆకివీడు పోలీస్ స్టేషన్లల్లో పనిచేశారు. భీమవరం స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఏలూరు వన్‌టౌన్ సర్కిల్‌లోని రూరల్ స్టేషన్‌కు ఎస్సైగా వచ్చారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.